## ఎద్దండి, గోదావరి నది పరివాహక ప్రాంతాల పరిశీలన



3లో..

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం, 27, జులై 2024 6 పేజీలు

# డ్రగ్స్ పై ఉక్కుపాదం

### రైల్వే స్టేషన్ బస్టాండ్‌లలో తనిఖీలు

### వాడిన సరఫరా చేసిన కఠిన చర్యలు, పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ

6లో..

పెద్దపల్లి ప్రతినిధి, జులై 26 (ప్రజాజ్యోతి): పెద్దపల్లి జిల్లాలో గంజాయి అక్రమ రవాణా చేసిన వినియోగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ అన్నారు. శుక్రవారం పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ ఆధ్వర్యంలో లో పెద్దపల్లి సిఐ కృష్ణ ఎస్సై లక్ష్మణరావు పోలీస్ సిబ్బంది బస్టాండ్, రైల్వేస్టేషన్ లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి కృష్ణ మాట్లాడుతూ పెద్దపల్లి రైల్వేస్టేషన్‌లో స్థానిక బస్టాండ్ లో యువత, ప్రజల ఆరోగ్యం ప్రాణాలకు హాని కలిగించే గంజాయి, మాదకద్రవ్యాల వంటి వాటిని అరికట్టడం, రవాణా, నియంత్రణ లో భాగంగా నార్కోటిక్ ట్రయినింగ్ స్నిఫర్ డాగ్ , స్పెషల్ పార్టీ సిబ్బంది తో ముమ్మరంగా జిల్లా కేంద్రంలో , పార్సెల్ సర్వీస్ కేంద్రాలు, అనుమానాస్పదంగా కనిపించే ప్రతి పార్సిల్, రవాణా బ్యాగులను, ప్రయాణికుల బ్యాగ్‌లను తనిఖీ చేయడం జరిగింది అన్నారు.



## చక్కెర ఫ్యాక్టరీ ప్రారంభంపై మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి

### – సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు

మల్లాపూర్ జూలై26,ప్రజాజ్యోతి: రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం మూసివేసిన నిజాం చెక్కర కర్మాగారాలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెరిపిస్తామని ఇచ్చిన హామీకి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కట్టుబడి ఉండడం ఎంతో సంతోషించదగ్గ విషయమని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు.కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామంలో గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మూసివేసిన నిజాం చక్కెర కర్మాగారం ముందు వందలాది మంది రైతులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.



5లో..

# ఆనందోత్సవాన్ని నింపిన అల్ఫోర్స్ బాలికల జూనియర్ కళాశాల స్వాగతోత్సవ్





పాల్గొన్న అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి

**జగిత్యాల ప్రతినిధి : జూలై 26 ( ప్రజాజ్యోతి ) :** సాంస్కృతిక కార్యక్రమాలతో నూతన ఉత్సాహం కలుగుతుందని మరియు వివిధ కార్యక్రమాలను చాలా ఉషారుగా పూర్తి చేయవచ్చునని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు. జగిత్యాల వాసవి గార్డెన్స్ లో ఆకాశమే హద్దుగా స్వాగతోత్సవ్ పేరుతో వైభవంగా నిర్వహించిన కళాశాల ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకు ముందు వారు చదువుల తల్లి సరస్వతి మాత విగ్రహానికి పూలమాల వేసి సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు చాలా మంది విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ఆసక్తి కనబరుస్తున్నారని, అనుకున్న లక్ష్యాలను చాలా సులభంగా ఛేదిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు తరగతి గదుల్లో చాలా ఉత్తమంగా వ్యవహరించి, శ్రద్ధతో, ఏకాగ్రతతో అధ్యాపకులు భోదించే విషయాలను సమగ్రంగా విని విశ్లేషించుకోవాలని, తల్లిదండ్రులు వారి పిల్లలకు కావల్సిన వనరులను సమకూర్చి వారిని అగ్రశ్రేణి లో నిలుపేందుకు ప్రోత్సాహం అందించాలని,మన దేశం నుండి రాష్ట్ర ప్రతినిధులు అభివృద్ధి ప్రణాళికలను రూపొందిస్తు విద్యార్థులను ఎల్లపుడు ప్రోత్సహిస్తూ వారికి ఉపాధి అవకాశాలను మెరుగు పరుస్తున్నారని తెలిపారు. చెడు వ్యాసనాలకు ఆకర్షితులై ఉజ్వల భవిత్యు వృదా చేసుకోవద్దని,చిన్ననాటి మండే ఉత్తమంగా వ్యవహరించి సమాజానికి ప్రతీకగా ఉండాలని, మొదటి నుండే ఉత్తమంగా వ్యవహరిస్తు చాలా చక్కటి పేరు ప్రఖ్యాతలను స్వంతం చేసుకోవడం వారి వ్యవహర శైలికి ఒక గొప్ప విదర్శనమని అభివర్ణించారు. గత 34 సంవత్సరాలుగా అల్ఫోర్స్ విద్యాసంస్థలు నిర్విరామంగా నిరాటంకంగా కృషి చేస్తున్నదని మరియు విద్యాభివృద్ధికి నూతన ఒరవడిని సృష్టిస్తు సమాజంలో వెలువడుతున్న మార్పులకు అనుగుణంగా, ప్రవేశపెడుతున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగడమే కాకుండా సంచలనాత్మక విజయాలను నమోదు చేస్తు నూతన అధ్యాయాలకు బీజం వేస్తున్నదని,విద్యార్థులను అన్ని రకాలుగా అభివృద్ధి పరచడమే మా ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, అధ్యాపకలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సందర్శించిన అనుభవంతో శాసనసభ వేదికగా చేసిన తప్పులు ఒప్పుకోండి

**కెటి రామారావు వైఖరి దొంగనే, దొంగా,దొంగా అని అరచినట్టుంది**

**ఏముఖం పెట్టుకొని ప్రాజెక్టులు సందర్శిస్తున్నారు**

**కెటి రామారావు బృందం ప్రాజెక్టుల సందర్శన పై సుడా చైర్మన్ కోమటిరెడ్డి ఫైర్**



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** కెటి రామారావు బృందం ప్రాజెక్టుల సందర్శన దొంగనే దొంగా దొంగా అని అరచినట్టుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లక్షల కోట్ల ప్రజాధనం వృధా చేసి నీటినిల్వకు ఆస్కారం లేకుండా చేసి ఏముఖం పెట్టుకొని ప్రాజెక్టులు సందర్శిస్తున్నారని అన్నారు.ఎల్ఎండి కూడా రిజర్వాయర్ సందర్శనలో అధికారులతో మాట్లాడితే నలభై అయిదు శాతం వర్షాపాతం తక్కువ నమోదైందని అన్నారని చెప్పిన కెటి రామారావు ఎల్ఎండి ప్రాజెక్ట్ నిండలేదని దానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం అనడం విడ్డూరంగా ఉందని నరేందర్ రెడ్డి అన్నారు.నేనే ఇంజనీరును అని ఎవరిమాట వినక మెడిగడ్డ ప్రాజెక్ట్ పిల్లర్లు కుంగడానికి కారణమైన కేసిఆర్ ఆదేశిస్తే వచ్చామని చెప్పుకుంటున్న కెటి రామారావు సందర్శించిన అనుభవంతో వాస్తవాలు అసెంబ్లీ వేదికగా చెప్పి తప్పులను ఒప్పుకోవాలని నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.మాజీ ముఖ్యమంత్రి వైయస్ ప్రతిపాదించినట్టు తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు కట్టి ఉంటే తక్కువ వ్యయంతో నిర్మాణం అయి గ్రావిటీ ద్వారా నీళ్ళు వచ్చేవని గత ప్రభుత్వ తప్పుడు నిర్ణయాల వల్ల వేల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం కావడమే కాకుండా నీటి నిల్వకు ఉపయోగ పడకుండా పోయిందని నరేందర్ రెడ్డి అన్నారు.గతవారం రోజులుగా కురుస్తున్న వర్షాలను దృష్టిలో పెట్టుకొని శ్రీపాదఎల్లంపల్లి ప్రాజెక్టు నిండే పరిస్థితి ఉంది మేము సందర్శించడం వల్లనే నీళ్ళు వచ్చాయని చెప్పుకోవడానికి ఈ సందర్శన కార్యక్రమం పెట్టుకున్నారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.బండెడు ఎలుకలు తిన్న పిల్లి తీర్థ యాత్రలకు వెళ్లినట్టు కెటి రామారావు ప్రాజెక్టుల సందర్శన ఉందని కోమటిరెడ్డి ఎద్దేవా చేశారు.రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీలో తండ్రి కొడుకులు మాత్రమే మిగులుతారని ఎమ్మెల్యేలంతా ఇతర పార్టీలకు వెళ్ళడం ఖాయం అని నరేందర్ రెడ్డి అన్నారు.చిత్తశుద్ధితో పని చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు చూస్తూ ఊరుకోరని తరమికొడతారని నరేందర్ రెడ్డి హెచ్చరించారు.ఈ విలేఖరుల సమావేశంలో మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు తాజొద్దీన్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొరివి అరుణ్ కుమార్,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రవణ్ నాయక్,అబ్దుల్ రహెమాన్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,పొరండ్ల రమేష్,విద్యాసాగర్,మెతుకు కాంతయ్య,ఖమ్రొద్దీన్,మ్యాకల నర్సయ్య, దండి రవీందర్,కుర్ర పోచయ్య,దన్న సింగ్,షబానా మహమ్మద్,ముల్కల కవిత, జ్యోతి రెడ్డి,హసీనా,తిరుమల, మహాలక్ష్మి,కీర్తి కుమార్,ే షహెన్షా, అష్రఫ్ ,పెద్దిగారి తిరుపతి, నెల్లి నరేష్,వడ్డే వెంకట్ రెడ్డి,లయక్,జిలుకర రమేష్, మెరాజ్,కొట్టె ప్రభాకర్,అస్తపురం రమేష్, లింగమూర్తి, ఖలీల్,బషీర్,శిరీష్,అనిల్ కుమార్,ఉప్పరి అజయ్,శారద,మాసుం ఖాన్,రాజ్ కుమార్,సుధాకర్,సర్వర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఐటీసీ కోహినూర్ లో కేంద్ర రాష్ట్రాల బడ్జెట్ పై జరిగిన చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ల సమావేశం

**టాక్స్ కి సంబంధించిన అంశాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని**





**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** గచ్చిబౌలిలోని ఐటిసి కోహినూర్ లో ప్రముఖ కంపెనీల చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ ల సమావేశం ఘనంగా జరిగింది. స్టెడ్ ఫాస్ట్ బిజినెస్ కన్సల్టింగ్, సిఎఫ్ఓ ఫోరమ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పలువురు ఆర్థిక నిపుణులు కేంద్ర ప్రభుత్వం తో పాటు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన వార్షిక బడ్జెట్ పై చర్చించారు. వివిధ రంగాల్లో పెట్టుబడులకు సంబంధించి ప్రైవేట్ సెక్టార్ లో ఉన్న అవకాశాలతో పాటు... బడ్జెట్ ని ఆధారంగా చేసుకుని సమాజంలోని వివిధ వర్గాల ప్రజలకు అందించాల నుకుంటున్న పథకాలపై చర్చించారు. ముఖ్యంగా టాక్స్ కి సంబంధించి చేసిన మార్పులతో సామాన్య ప్రజలు పన్నుల చెల్లింపులో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ఈ సందర్భంగా స్టెడ్ ఫాస్ట్ బిజినెస్ కన్సల్టింగ్ సీఈఓ , ప్రముఖ ఆర్థిక నిపుణులు మిథిలేష్ సాయి సన్నారెడ్డి మాట్లాడుతూ... టాక్స్ కి సంబంధించిన అంశాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని... సరైన ఆర్థిక ప్రణాళిక ద్వారా సేవింగ్స్ తో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ పథకాలను పొందాలని సూచించారు.ఇక ఈ రంగంలోకి వచ్చే కొత్త చార్టెడ్ అకౌంటెంట్లు టాక్స్ కి సంబంధించిన అంశాలను ఎప్పటికప్పుడు నేర్చుకోవడం ద్వారా తమ క్లైంట్లకు సరైన సేవలను అందించగలరని సూచించారు.ఇక భారత ఆర్థిక వ్యవస్థ వడివడిగా ఎదుగుతున్న తరుణంలో చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ల పాత్ర చాలా కీలకంగా మారిందని... అనేక రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాత్ర పెరుగుతున్న ఈ కాలంలో ఎప్పటికప్పుడు అప్డేటెడ్ గా ఉండాలని చీఫ్ ప్యానలిస్టులు సూచించారు.. ఫైనాన్షియల్ ఆఫీసర్లు ఇచ్చే కీలక సూచనల ద్వారానే పెట్టుబడులకు సంబంధించి వారి పాత్ర ఎంతో కీలకమని... వారి పరిధిని గుర్తించి సరైన సలహాలు సూచనలు ఇవ్వాలని పేర్కొన్నారు.

## బదిలీపై వచ్చిన అధికారులు బాధ్యతలు స్వీకరణ



**సుల్తానాబాద్ జూలై 26 (ప్రజా జ్యోతి)** ఇటీవలే జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖల అధికారులు బదిలీ కాగా సుల్తానాబాద్ మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో బదిలీపై వచ్చిన ఎంపీ ఓ సమ్మిరెడ్డి పంచాయతీరాజ్ శాఖ ఏఈ సచిన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు వారికి ఎంపీడీవో దివ్య దర్శనం రావు అధికారులు సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహిళల ఆరోగ్యంగా ఉంటేనే ఆ ఇల్లు బాగుంటుంది

**మహిళలు ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలి..**

**శుక్రవారం సభను సద్వినియోగం చేసుకోవాలి..**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**రామడుగు మండలం వెధిరలో శుక్రవారం సభకు హాజరు**

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** మహిళలు ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని, వారు బాగుంటేనే ఆ ఇల్లు బాగుంటుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం రామడుగు మండలం వెదిర గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన శుక్రవారం సభకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ప్రతి శుక్రవారం అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం సభ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. శుక్రవారం సభను మహిళలంతా వినియోగించుకోవాలని, ఏ సమస్య ఉన్నా అధికారుల దృష్టికి తీసుకు రావాలని సూచించారు. గర్భిణీలు, మహిళలు ఆరోగ్య సమస్యలతో పాటు ఇతర సమస్యలపై చర్చించే అవకాశం ఉంటుందని తెలిపారు. కష్ట సుఖాలను ఒకరికొకరు చెప్పుకునే అవకాశం ఉందని, దీంతో మానసిక ఉల్లాసం కలుగుతుందని పేర్కొన్నారు. శుక్రవారం సభకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు, వైద్యులు, మిగతా సిబ్బంది అందరూ హాజరవుతారని చెప్పారు. మహిళలు ప్రతిరోజు పోషకాహారాన్ని తీసుకోవాలని, ప్రతి నెలకు ఒకసారి ప్రభుత్వాసుపత్రు లకు వెళ్లి చెక్ అప్ చేయించుకో వాలని సూచించారు. ఆరోగ్యం పై నిర్లక్ష్యంగా ఉండవద్దని, మహిళలు బాగుంటేనే ఆ ఇల్లు చక్కగా ఉంటుందని పేర్కొన్నారు.

**మహిళలకు అన్ని వైద్య పరీక్షల నిర్వహించాలి..** ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద ప్రతి మంగళవారం ఆరోగ్య కేంద్రాల్లో మహిళలందరికీ అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని, మహిళలందరూ కవర్ అయ్యేలా చూడాలని సూచించారు. బీపీ, షుగర్, థైరాయిడ్, హిమోగ్లోబిన్, తదితర వైద్య పరీక్షలు లతోపాటు అవసరమైన స్కానింగ్ లు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిల్లో వీటిని ఉచితంగానే చేస్తారని చెప్పారు. అనవసరంగా ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి డబ్బులు వృధా చేసుకోవద్దని సూచించారు. ప్రభుత్వం ప్రవేట్ కు దీటుగా ప్రభుత్వాసుపత్రిల్లో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చిందని, వీటిని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. హిమోగ్లోబిన్ పెరిగేందుకు మంచి పోషకాహారం తీసుకోవాలని మహిళలకు సూచించారు. ప్రతి విషయంపై ఎక్కువగా ఆలోచిస్తే లేనిపోని ఆరోగ్యపరమైన సమస్యలు వస్తాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్డిఒ శ్రీధర్, బీసీడీవో అనిల్ ప్రకాష్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి సుజాత, తహసిల్దార్ భాస్కర్, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు కోత రాష్ట్ర బడ్జెట్లో కొంత ఊరట

**ప్రతిపక్ష నేత తీరు మార్చుకొని ప్రజా సంక్షేమం కోసం పాటుపడాలి**
**సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి**

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** ఇటీవల కేంద్రంలో బీజేపి ప్రభుత్వము ప్రవేశపెట్టిన బడ్జెట్ తీవ్ర నిరాశ ను మిగిల్చిందని,తెలంగాణ రాష్ట్ర శాససభలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క బడ్జెట్ ను ప్రవేశ పెట్టారని, ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచడం కోసం వివిధ శాఖలకు కేటాయించిన కేటాయింపులు సమర్ధవంతంగా అమలు చేయాలని,అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని కోరుతున్నామని అన్నారు. ప్రతిపక్ష హోదాలో ఉన్న నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు బడ్జెట్ సమావేశాల్లో పూర్తిస్థాయిలో పాల్గొనకుండా,బడ్జెట్ ను వినకుండా,ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై తన తొమ్మిదిన్నర సంవత్సరాలలో నిర్వహించిన పరిపాలన, బడ్జెట్ అంశాలపట్ల విని సలహాలు,సూచనలు ఇవ్వకుండా బయటకు వచ్చి ప్రజలను రెచ్చగొట్టే విధంగా ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతా అనే అభిప్రాయాన్ని,ప్రకటన చేయడాన్ని సీపీఐ తీవ్రంగా ఖండిస్తుందని,అధికారం ఎవరికీ శాశ్వతం కాదని ప్రతిపక్షంగా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలని, సంక్షేమం పట్ల,రాష్ట్ర ఆర్థిక స్థితులు గతులపై తన అనుభవాన్ని ఉపయోగించి ప్రజలకు ఉపయోగ పడే విధంగా ఉండాలని,అధికారం కోల్పోయామని తిరిగి అధికారం కోసమే విమర్శలు చేయడం మంచిదికాదని అన్నారు ప్రాజెక్టు లో సందర్శ నల కోసం బిఆర్ఎస్ ఎంఎల్ఏ లు వస్తున్నారని,కాళేశ్వరం, మేడిగడ్డ,అన్నారం,సుందిళ్ళ లాంటి ప్రాజెక్టులు హడావిడిగా నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నిర్మించడంతో రాష్ట్రం అప్పుల బారినపడ్డదని,గత ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా ప్రజలు సంక్షోభం లోకి నెట్టివేయబడ్డారని,కానీ ప్రజలు తప్పు చేసి కాంగ్రెస్ ను గెలిపించారని కేసీఆర్ అంటున్నాడని వాస్తవానికి ప్రజలు కాదు తప్పు చేసింది కేసీఆర్ అని,నీ నియంతృత్వ పోకడలు,నియంతలాగ వ్యవహరించడం తో ప్రజలు అన్నీ గమనించి ఓడించారని,అధికారం నుండి గద్దె దించారని,చేసిన తప్పులను సవరించుకొని,సరిద్దిద్దుకొని ప్రజలకు క్షమాపణ చెప్పి వారి సమస్యల కోసం వారి అభివృద్ధి కోసం పాటుపడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాల కోసం నిధులు కేటాయించారని, వాటిని అమలు చేయాలని,అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలం ఇస్తామని హామీ ఇచ్చారని వారికి ఇండ్ల స్థలం ఇవ్వాలని, ఇప్పటికే రాష్ట్రంలో అనేక ప్రభుత్వ భూములు గత ప్రభుత్వ పాలకులు కబ్జాలు చేశారని,




అట్టి భూముల పరిస్థితి ఏమిటో తేల్చాలని మిగులు భూములను పేదల ఇండ్ల స్థలాల కోసం ఇవ్వాలని, భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు భూమి కూడా ఇవ్వాలని, రేషన్ కార్డుల పై ఇప్పటివరకు ప్రభుత్వానికి ఎలాంటి కార్యాచరణ లేదని, ధరణి పోర్టల్ లో అనేక మంది రైతుల భూములకు సంబంధించినటువంటి సమస్యలు పెండింగ్లో ఉన్నాయని స్వయంగా బట్టి విక్రమార్క పేర్కొని అందులో కొన్ని తిరస్కరించాని,30 శాతం వరకు పరిష్కరించామని చెప్పినప్పటికీ అవి పరిష్కారం కాలేదని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినప్పటికీ నూటికి తొంబై శాతం కాలేదని, పట్టాదారు ఒకరైతే మరొకరి పేరు పైన పట్టాదారు పాసు బుక్కులు వచ్చాయని వాటిని తిరిగి మార్పిడి చేసుకోవాలంటే ఆ రైతులు చేయకపోవడం మూలంగా ఇద్దరి మధ్య భూ సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. భూమాత తీసుకువచ్చి రైతుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన ప్రభుత్వం తక్షణమే భూ సర్వే నిర్వహించి సాగు చేసుకుంటున్న అసలైన పట్టాదారులకు పట్టాదారు పాసు బుక్కులు అందించాలని అన్నారు.సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని వారు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారని వారి సమస్యలు పరిష్కరించాలని, రాష్ట్ర ప్రభుత్వం గతంలో 100 కోట్లు ఇచ్చిందని ఇంకా వారికి మరికొంత నిధులు కేటాయించి, వారికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వస్త్ర పరిశ్రమ చేనేత కుటుంబాలను ఆదుకోవాలని వెంకటస్వామి ప్రభుత్వాన్ని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సిద్దిపేట,పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల సీపీఐ కార్యదర్శులు మంద పవన్,తాండ్ర సదానందం, వెన్న సురేష్, సీపీఐ కరీం నగర్ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి లు పాల్గొన్నారు.

# వృత్తి శిక్షణతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

**సింగరేణి ఆర్జీవన్ జీఎం శ్రీనివాస్, సేవా అధ్యక్షురాలు లక్ష్మి**

**గోదావరిఖని , జులై 26 (ప్రజాజ్యోతి) :** ఉద్యశిక్షణ ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవచ్చునని సింగరేణి ఆర్జీవన్ జీఎం చింతల శ్రీనివాస్ ,సేవా అధ్యక్షురాలు చింతల లక్ష్మి తెలిపారు. శుక్రవారం సింగరేణి సేవా సమితి రామగుండం ఏరియా1 ఆధ్వర్యంలో ఉపాధి కల్పన కోసం టైలరింగ్, మగ్గం వర్క్స్, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులను గత ఆర్థిక సంవత్సరం 2023-24 నిర్వహించిన 18 వృత్తి శిక్షణ తరగతులను ఖాదీ గ్రామోద్యోగ మహెూ విద్యాలయ రాజేంద్రనగర్ హైదరాబాద్ వారిచే కమ్యూనిటి హాల్ లో పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు 500 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఆర్.జి. 1 ఏరియా జిఎం చింతల శ్రీనివాస్ ,ఆర్జీ1 సేవా అధ్యక్షురాలు చింతల లక్ష్మి హాజరై అభ్యర్థులకు పరీక్ష పత్రాలను అందజేసారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజానికి అనుగుణంగా చదువుతో పాటు ప్రతి ఒక్కరు వృత్తి శిక్షణ నేర్చుకొని ప్రావీణ్యం సాధించాలని,సొంతగా యూనిట్స్ నెలకొల్పి స్వయం ఉపాధి పొందాలని సూచించారు. వృత్తి



శిక్షణలో శిక్షణ పొంది పరీక్షలు రాసిన వారికి సర్టిఫికెట్స్ కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి జనరల్ సెక్రటరి మడ్డి ఎల్లయ్య, ఎజియం పర్సనల్ సిహెచ్ లక్ష్మినారాయణ, ఆర్జీ1 సేవా కో ఆర్డినేటింగ్ ఆఫీసర్, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు,లేడీస్ క్లబ్ సెక్రటరీ చిలుక లక్ష్మి శ్రీనివాస్,ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, ఖాదీ గ్రామోద్యోగ మహ విద్యాలయ కో-ఆర్డినేటర్ డి.శివకుమార్, డిఇవో నరేష్, సేవ సమితి కో-ఆర్డినేటర్ మేడి తిరుపతి,కమ్యూనికేషన్ సెల్ కో-ఆర్డినేటర్ నగునూరి రవికుమార్ పాల్గొన్నారు.

# ఎద్దండి, గోదావరినది పరివాహక ప్రాంతాల పరిశీలన

**జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**కలెక్టర్ బి సత్య ప్రసాద్**

**జగిత్యాల ప్రతినిధి : జూలై 26( ప్రజాజ్యోతి ):**

గత వారం రోజులుగా కూరుస్తున్న వర్షాల దృష్ట్యా వాతావరణ శాఖ వారు మరో నాలుగు రోజులు వర్షాలు కురుస్తాయని ప్రకటించినందున ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ బి సత్య ప్రసాద్ సూచించారు. వర్ష సూచన ఉన్న దృష్ట్యా వాగులు పొంగిపొర్లి చెరువులు కుంటలు నిండుకుండ లాగా ఉన్నాయి కావున ప్రమాదకరంగా ఉన్న చెరువులు, కుంటలు వద్దకు పిల్లలు,యువత ఎవరూ చెరువుల వైపు వెళ్ళొద్దు అని అన్నారు. చెరువుల వద్ద మరియు వాగుల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు. వర్షానికి ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి మట్టి ఇండ్లు కూలిపోయే అవకాశం ఉంటుందని అందులో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తక్షణ సహాయం కోసం కు డయల్ 100 సమాచారం ఇవ్వాలని కోరారు. పోలీసు అధికారులు మరియు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,వర్షాల దృష్ట కరెంటు స్తంభాల దగ్గర కు ఎవరు ఈ కార్యక్రమంలో, ఆర్డిఓ, ఎమ్మార్వో, ఎంపీడీవో, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు



# అక్రమ ఇసుక రవాణా.. ఒకరికి రిమాండ్

**అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు**
**ఎస్సై డి.సుధాకర్**



**తంగళ్ళపల్లి జూలై 26 (ప్రజా జ్యోతి):** అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తంగళ్ళపల్లి ఎస్సై డి.సుధాకర్ హెచ్చరించారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం అంకుషాపూర్ గ్రామ శివారులోని ఒర్రె నుండి వివిధ గ్రామాలకు అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్నారని సమాచారం రావడంతో తంగళ్ళపల్లి ఎస్సై, సిబ్బంది కిష్టయ్య, శ్రీనివాస్, సంపత్ తో కలిసి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్ టి.ఎస్ 23 టి 6057, ట్రైలర్ 6056 నెం.గల ఇసుక ట్రాక్టర్ మీద కేసు నమోదు చేసి సీజ్ చేశామని తెలిపారు. ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్, ఓనర్ అంకుషాపూర్ గ్రామానికి చెందిన గౌరవేణి.రాజు పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని, నిందితులు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని పేర్కొన్నారు. అక్రమ ఇసుక రవాణా సమాచారం సేకరించిన కానిస్టేబుల్లను ఎస్సై అభినందించారు. ఇసుక అవసరం ఉన్నవారు నిబంధనల ప్రకారం సంబంధిత అధికారులకు సంప్రదించి ఇసుకను పొందవచ్చని సూచించారు. మండలంలో ఎవరైనా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే డయల్ 100 ద్వారా సమాచారం ఇవ్వాలని మండల ప్రజలను ఆయన కోరారు.

# ఘనంగా బిజెపి మండల అధ్యక్షుడు శ్రీధర్ రావు జన్మదిన వేడుకలు




**తంగళ్ళపల్లి జూలై 26 (ప్రజా జ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు జన్మదిన వేడుకలను మండల నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. నిండు, నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని, రాజకీయంగా పరంగా ఎన్నో పదవులను అధిరోహించాలని భగవంతుని ప్రార్థించామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు ఇటికల రాజు, ఇటికాల మహేందర్, మండల ప్రధాన కార్యదర్శి కాళీ చరణ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు వినయ్, సోషల్ మీడియా ఇన్చార్జి కన్నె అరుణ్, మహిళా అధ్యక్షురాలు కోడం భవిత, మోర శ్రీనివాస్, వెంకన్న, క్యాతం నిఖిల్, నాగుల శ్రీనివాస్, అరవింద్, దినేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూ కళాశాలలో రక్తదాన శిబిరం

**కొడిమ్యాల,జూలై 26,(ప్రజాజ్యోతి):** కార్గిల్ విజయ్ దివస్ ను పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 20 యూనిట్ల రక్తం సేకరించినట్లు రెడ్ క్రాస్ సభ్యులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.ప్రభాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా కార్యదర్శి మంచాల కృష్ణ,మాజీ అధ్యక్షులు సూర్యం, ముత్తు తదితరులు పాల్గొన్నారు.



# నిరాశ పరచిన బీసీల సంక్షేమ కేంద్ర, రాష్ట్ర బడ్జెట్

**బీసీల సంక్షేమానికి అరకోర నిధులు కేటాయించడం చాలా బాధాకరం.**

**బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్.**



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపులలో బీసీ సంక్షేమానికి తక్కువ నిధులు కేటాయించి చేతులు దులుపుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా బీసీ సంఘం జిల్లా కార్యాలయంలో పత్రికా సమావేశంలో బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిగుర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల పట్ల వివక్ష చూపిస్తున్నాయి అన్నారు.మొన్న కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రం తో పాటు దేశంలోని యావత్ బీసీలకు అన్యాయం జరిగింది. కేంద్ర బడ్జెట్ 48 లక్షల20వేల 512 కోట్ల బడ్జెట్లో, కేవలం బీసీలకు సంక్షేమానికి 3300 కోట్లు కేటాయించడం చాలా దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో 56% జనాభా కలిగిన బీసీలు దేశానికి వెన్నెముకగా తమ తమ ఉత్పత్తి కులాలైన కుల వృతులను,చేతి వృత్తులు నమ్ముకొని దేశ సంపద సృష్టిస్తుంటే పాలకులు మాత్రం వారికి బడ్జెట్లో మొండి చేయి చూపడం చాలా దురదృష్టకరం. గత 77 సంవత్సరాలుగా బడుగు బలహీన వర్గాలు ఆ వర్గాలకు తగినంత బడ్జెట్ కేటాయించకపోవడం వల్ల వారు అభివృద్ధిలో ఆమడ దూరంలో వెనకడుగులోనే ఉన్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్ లో కూడా బడుగు బలహీన వర్గాలైన బీసీలకు బీసీ సంక్షేమానికి ఎక్కువ నిధులు కేటాయించకుండా అరకొర నిధులతోనే బీసీ సంక్షేమ బడ్జెట్ రూపొందించడం బీసీలను చిన్న చూపు చూసే ధోరణిలో కనిపిస్తుంది. బీసీల కోసం రాష్ట్ర బడ్జెట్లో 2,91 వేల 159 కోట్లలో కేవలం బీసీల సంక్షేమానికి 9200 కోట్లు ఏ మూలకు సరిపోతాయని ఈ ప్రభుత్వాన్ని మేము డిమాండ్ చేస్తున్నాం. గత కొన్ని సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలే 5500 కోట్ల పైచిలుకు బకాయిలు ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ సంక్షేమానికి 9200 కోట్లు ఏ మాత్రం సరిపోవు.ప్రభుత్వం ప్రతిసారి బీసీలను చిన్న చూపు చూస్తూనే అణిచివేసే ధోరణిలో ప్రభుత్వాల తీరు స్పష్టంగా కనిపిస్తుంది. జనాభాలో అధిక శాతం ఉన్నటువంటి బీసీలకు బడ్జెట్లో అధిక నిధులు కేటాయించి వారిని అభివృద్ధి పథంలో నడిపించాలని చేతి వృత్తుల కులవృత్తులు జీవనోపాధిగా జీవిస్తూ,ప్రభుత్వాలకి వెన్నుదన్నుగా నిలుస్తున్నటువంటి బ్యాక్వర్డ్ కులాలైన బీసీ లకు ప్రభుత్వాలు బడ్జెట్ రూపకల్పన లో ఎక్కువ నిధులు కేటాయింపు చేయాలని ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను బీసీ సంఘాల పక్షాన కోరుతున్నాం. ఈ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని బీసీ సంఘాల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.లేని పక్షంలో బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణన్న గారి నాయకత్వంలో ఎంతటి పోరాటానికైనా సిద్ధమని తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మహిళ అధ్యక్షురాలు గుంటి స్వరూపశ్యాం, యువజన సంఘం నగర అధ్యక్షులు అనుమాస నితిన్, యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలకృష్ణ, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్,యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నల్లగోని శ్రీనివాస్,బీసీ సంఘం మహిళా నాయకురాలు సరిత,బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ విద్యార్థుల రవాణా కష్టాన్ని తీర్చిన ఆర్టీసీ ఎండి సజ్జనార్



**సజ్జనార్ కు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థిని విద్యార్థులు, కొండాపూర్ గ్రామ ప్రజలు, బిజెపి నేతలు...**



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** కొత్తపల్లి మండలం నాగులమల్యాల గ్రామ పంచాయితీ పరిధిలోని కొండాపూర్ గ్రామ విద్యార్థుల రవాణా కష్టాలపై ఆర్టీసీ ఎండి సజ్జనార్ స్పందించారు. ఎలగందులలోని మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు సరైన బస్సు సౌకర్యం లేక గత కొన్ని సంవత్సరాలుగా అనేకఇబ్బందులనుఎదుర్కొంటున్నారు. విద్యార్థుల సమస్యను తెలుసుకున్న స్థానిక డాక్టర్ కె వి చారి , బిజెపి నాయకులు రాచకొండ అనిల్, కొత్తపల్లి మండల అధ్యక్షులు కడార్ల రతన్ కుమార్ , లు ఇటీవల హైద్రాబాద్ లో ఆర్టీసీ ఎండి సజ్జనా ర్ ను కలిసి కొండాపూర్ విద్యార్థుల రవాణా ఇబ్బందులను , సమస్యను వివరించి వినతిపత్రం సమర్పించారు. విద్యార్థుల రవాణా సమస్యపై స్పందించిన సజ్జనార్ వెంటనే కరీంనగర్ ఆర్టిసి అధికారులకు విద్యార్థుల రవాణా సమస్యను తీర్చాలనిఆదేశాలు జారీ చేశారు. విద్యార్థుల ప్రయాణం కోసం శుక్రవారం రోజున కొండాపూర్ నుండి ఎలగందుల వరకు బస్సు సౌకర్యాన్ని ఆర్టీసీ అధికారులు కల్పించారు. కొండాపూర్ గ్రామానికి బస్సు సౌకర్యం ఏర్పడడంతో విద్యార్థులు, పిల్లల తల్లిదండ్రులు , సంతోషం వ్యక్తం చేశారు. అలాగే ఆర్టీసీ ఎండి సజ్జనార్ కి , కరీంనగర్ ఆర్టీసీ ఉన్నత , డిపో అధికారులకు , సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన బిజేపీ నాయకులకు వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

**జగిత్యాల ప్రతినిధి : జూలై 26 ( ప్రజాజ్యోతి ) :** వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం డ్రై డే కార్యక్రమంలో భాగంగా జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ 3వార్డులో





పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇళ్లలో వాడే కుండీలలోని నీటిని రెండు రోజులకొకసారి మార్చాలని, అలాగే ఖాలి స్థలాల్లో ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచకూడదని, కొబ్బరిబొండాలు, ప్లాస్టిక్ వంటి వస్తువులు ఇళ్ల పరిసరాల్లో వుంచకుండా చూడాలని సూచించారు. కాలువలకు అడ్డంగా రాళ్లను పెట్టడం వల్ల నీరు నిల్వ వుంటుందని, వాటిని వెంటనే తొలగించాలని అధికారులకు ఆదేశించారు. మున్సిపల్ అధికారులకు రోడ్లు, కాలువలను రోజూ శుభ్రం చేయాలని, ఎక్కడా చెత్త కనిపించకూడదని, ఎప్పటికప్పుడు చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, శానిటేషన్ అధికారులు, శానిటేషన్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేటలో గంజాయి అమ్ముతున్న ఇద్దరు యువకులు అరెస్టు రిమాండ్‌కు తరలింపు



## 100 గ్రాముల గంజాయి స్వాధీనం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్

**ప్రజా జ్యోతి ఎల్లారెడ్డిపేట జులై 26:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఇద్దరు యువకులు గంజాయి అమ్ముతూ శుక్రవారం రోజు పట్టు పడగా వారిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించామని సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన చింతకింది భానుచందర్, గోనె ఉదయ్ అనే ఇద్దరు యువకులు జల్సాలకు అలవాటు పడి సులువుగా డబ్బులు సంపాదించుకుందామని ఆలోచనతో కరీంనగర్ కు చెందిన ఓ వ్యక్తి వద్ద గంజాయిని కొనుక్కొని ఎల్లారెడ్డిపేటలో సరఫరా చేస్తున్నారు.శుక్రవారం రోజు ఎల్లారెడ్డిపేట గ్రామ శివారులోని రాయపల్లి వాగు బ్రిడ్జి వద్ద గంజాయి అమ్ముతూ పోలీసులకు పట్టు పడ్డారు.వీరిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా వారి వద్ద 100 గంజాయిని స్వాధీనం చేసుకొని రిమైండ్ కు తరలించడం జరిగిందని సీఐ తెలిపారు. ఎవరైనా సరే గంజాయి అమ్మిన సరఫరా చేసిన వారి పైన ప్రత్యేక నిదాతో పాటు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమాకాంత్, కానిస్టేబుల్ మహేందర్, శ్రీనివాస్, ఆసిఫ్, సతీష్పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# పిన్నింటి శ్రీనాథ్ జ్ఞాపకార్థం మిత్రుల సేవా కార్యక్రమాలు



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** సామాజిక కార్యకర్త, హిందూ వాది తోట బబ్లు హిందూ (పిన్నింటి శ్రీనాథ్ ) జ్ఞాపకార్థం కరీంనగర్ లోని తొమ్మిదో డివిజన్లో ఆయన మిత్రులు శుక్రవారం రోజున పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. శుక్రవారం శ్రీనాథ్ పుట్టినరోజును పురస్కరించుకొని తొమ్మిదో డివిజన్లో గల పలు అంగన్వాడి కేంద్రాల్లో కేక్ కోసి పిల్లలకు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. అలాగే హౌసింగ్ బోర్డులో గల శ్రీ వీరబ్రహ్మేంద్ర అనాధాశ్రమంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా శ్రీనాథ్ మిత్రులు మాట్లాడుతూ ప్రేమతో పిలుచుకునే తోట బబ్లు హిందూ తమ మధ్య లేకపోవడం బాధాకరంగా ఉందన్నారు. మిత్రుడు శ్రీనాథ్ ను ఎప్పటికీ మరిచిపోలేమన్నారు. అలాంటి మిత్రుడు తమ మధ్యలో లేకపోయినా జ్ఞాపకార్థంగా శ్రీనాథ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పలు కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు.

# ఏఎంసి చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన అక్షర న్యూస్ ఛానల్ ప్రతినిధులు

**కొడిమ్యాల, జూలై 26, (ప్రజాజ్యోతి):** చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన కొత్తూరి మహేష్ ను అక్షర న్యూస్ ఛానెల్ ప్రతినిధులు కంచర్ల గంగాచారి, కొత్తూరి పవన్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



# మండలాల వారిగా ప్రభుత్వ భూములను గుర్తించాలి

**అధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**





**జగిత్యాల ప్రతినిధి : జులై 26 ( ప్రజాజ్యోతి ) :** శుక్రవారం కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్ లో ఎమ్మార్వో, ఆర్డీవోలతో, జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ బి సత్య ప్రసాద్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి సమస్యలు, ప్రజావాణి ఫిర్యాదులు,వక్ఫ్ భూములు, ప్రభుత్వ భూములు , మండల వారిగా ప్రభుత్వ భూమిని గుర్తించాలని ఎమ్మార్వో లకు సూచించారు. ప్రతి మండల ఎమ్మార్వో ఆఫీస్ భూమి వివాదాలు, కోర్టు కేసుల్ని ఎప్పటికపుడు పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమములో జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి ఆర్డీవో లు , మధుసుధను, ఆనంద్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చక్కెర ఫ్యాక్టరీ ప్రారంభంపై మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి





**– సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**మల్లాపూర్ జూలై26,(ప్రజాజ్యోతి:** రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం మూసివేసిన నిజాం చెక్కర కర్మాగారాలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెరిపిస్తామని ఇచ్చిన హామీకి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కట్టుబడి ఉండడం ఎంతో సంతోషించదగ్గ విషయమని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు.కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామంలో గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మూసివేసిన నిజాం చెక్కర కర్మాగారం ముందు వందలాది మంది రైతులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతు గతంలో రాష్ట్ర రైతాంగ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ రంగంలో చెక్కెర ఫ్యాక్టరీలను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని కాలక్రమం లో రాష్ట్రంలో అధికారానికి వచ్చిన తెలుగుదేశం పార్టీ ప్రైవేటు యాజమాన్యానికి వాటాలు విక్రయించి ప్రైవేట్ రంగంలో నడిపిందని ఆ సమయంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ స్థానిక మాజీ ఎంపీ కల్వకుంట్ల కవితలు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని నిజాం చెక్కర కర్మాగారాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పూర్తిగా ప్రభుత్వ రంగంలోనే నడిపిస్తామని రైతులకు తద్వారా ఉద్యోగులకు అరచేతిలో వైకుంఠం చూపించారని, కానీ పది సంవత్సరాలు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించలేకపోయిందని అన్నారు. శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే మూసివేసిన చక్కెర ఫ్యాక్టరీని తక్షణం తెరిపిస్తామని హామీ ఇచ్చిందని అన్నారు.మాట తప్పకుండా మడమతిప్పని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఈ ఫ్యాక్టరీల పునరుద్ధరణ కోసం నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారని రైతులు నిరుద్యోగులు ఎంతో ఆనందంగా ఉన్నారని మాట తప్పని రేవంత్ రెడ్డిని అభినందిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, మాజీ సర్పంచులు పూదరి నర్సాగౌడ్, కడకుంట్ల సాయి, నల్ల బాపురెడ్డి, సిరిపురం సత్తయ్య, కొత్తపెల్లి రాజేందర్,చింతామణి చిన్నారెడ్డి,వెంకట్ రెడ్డి, గడ్డం లింగారెడ్డి, అంతడుపుల నర్సయ్య, బుస రాజేశ్వర్,తదితరులు తోపాటు వందలాదిమంది కాంగ్రెస్ కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి, నాణ్యమైన విద్యను అందించాలి

**విద్యార్థులకు బోధిస్తున్న అంశాల పై ఆరా, జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**





**జగిత్యాల ప్రతినిధి : జులై 26 ( ప్రజాజ్యోతి ) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మోడల్ స్కూల్లో అమ్మ ఆదర్శ వర్క్ పై పాఠశాలను జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ తనిఖీ చేశారు. విద్యార్థుల విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, నాణ్యమైన విద్యా బోధన చేయాలని అన్నారు. అనంతరం పిల్లలతో అకాడమిక్ ఇయర్ సిలబస్ గురించి తెలుసుకున్నారు. విద్యార్థులు రాయడం చదవడం గణితం ఇంగ్లీష్ , హిందీ,సిలబస్ పై,ప్రత్యేకత తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భగా 6,7,8,9, 10,తరగతుల విద్యార్థులకు ఇంగ్లీషు , విద్యార్థులకు ఇంగ్లీషులోనే బోధించాలని గణితం, సబ్జెక్ట్ ల పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రధానోపాధ్యాయురాలని ఆదేశించారు. ఇప్పటినుండి 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలని 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇప్పటినుండి పదవ తరగతి సిలబస్ పై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, తయారీ విధానమును స్టోర్ రూమ్ లను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనము మెనూ ప్రకారం అందించాలని పేర్కొన్నారు. శుభ్రమైన తాగునీరు కూడా అందించాలని తెలిపారు.పాఠశాల ఆవరణలోని , పరిసరాలను స్వయంగా పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయాలని తెలిపారు. పాఠశాలలోని ఉపాధ్యాయురాల, ఉపాధ్యాయుల వివరాలు అడిగి తెలుసుకుని హాజరు పట్టిక మరియు సాధారణ సెలవు రిజిస్టర్ లను పరిశీలించారు. అనం తరం రివ్యూ మీటింగ్ నిర్వహించి హెచ్ఎం ,ఎం ఈ ఓ , డిఇఓ, తో ప్రతి టీచర్ల బోధనపై తరగతి గదిలోకి వెళ్లి పరిశీలించాలని, అలాగే ఎంఈఓ డిఈఓ, కూడా ప్రతి పాఠశాలను తనిఖీ చేయాలని ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో, ఆర్డిఓ , సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి నిర్మూలనకు పార్లమెంట్‌లో ప్రత్యేక చట్టం ఏర్పాటు చేయాలి

**● మహమ్మద్ అంకూస్ ప్రముఖ రాజకీయ విశ్లేషకులు**



**జమ్మికుంట,జూలై26( ప్రజా జ్యోతి):** దేశంలో అవినీతి, రాష్ట్రంలో లంచం విపరీతంగా పెరిగిపోయిందని ముఖ్యంగా ప్రభుత్వ అధికారుల్లో డబ్బులు ఇస్తేనే ఫైలు కదిలే పరిస్థితి ఉందని ఇది ఒక ఆనవాయితీగా అయిపోయిందని దీనితో సామాన్యుడు విపరీతమైన ఇబ్బందులకు గురి అవుతున్నారని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు మహమ్మద్ అంకుస్ అన్నారు..ఈ సందర్భంగా మహమ్మద్ అంకూస్ మాట్లాడుతూ లంచం అనే దానిని నిర్మూలించుటకు నిఘా సంస్థలు ఎన్ని ఉన్నప్పటికీ ప్రభుత్వ అధికారుల్లో మాత్రం భయం అనేది లేకుండా విచ్చలవిడితనం పెరిగిపోయిందని గత రెండు రోజుల క్రితం కూడా లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఘటనలు చూస్తున్నామని అన్నారు..దొరికిన అధికారులు అదే లంచం ఇచ్చి మళ్లీ ఉద్యోగంలోకి వస్తున్నారని,లంచం అనే పేరు వింటేనే ప్రభుత్వ అధికారుల్లో వణుకు పుట్టేలా బలమైన చట్టాలు చేయాలని దీనికోసం ముఖ్యంగా పార్లమెంటులో అవినీతి నిర్మూలన కోసం ప్రత్యేక చట్టం తీసుకువచ్చేలా ప్రజలంతా కలసికట్టుగా ఉద్యమించాలని, లంచం తీసుకొని పట్టుబడ్డ వ్యక్తి 24 గంటల్లో ఉద్యోగం నుండి పూర్తిగా తొలగించేలా బలమైన చట్టం చేసినప్పుడే ప్రభుత్వ అధికారుల్లో భయం ఉంటుందని, ఒక్కసారి లంచంతో పట్టుబడ్డ ఉద్యోగికి తన జీవితకాలంలో ఉద్యోగంలోకి రాకుండా చట్టం చేయాలని అప్పుడే ఈ లంచం సమాజంలో కూకటివేళ్లతో సహా పెకిలించవచ్చని దీని కోసం రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలపైన ఒత్తిడి తీసుకువచ్చేలా ప్రజా సంఘాలు సామాన్య ప్రజలు ఉద్యమించాలని మహమ్మద్ అంకూస్ డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల యెల్లారెడ్డిపేటలో వనమహోత్సవం

**ప్రజా జ్యోతి ఎల్లారెడ్డిపేట జూలై 26**

ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, పండ్లు, కాయల చెట్లు నాటడం ద్వారా అనేక జీవరాశులు బతుకుతాయనీ, పర్యావరణం పరిరక్షించబడుతుందనీ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి చింతల మోహన్ గారు అన్నారు. తేదీ 26-07-2024 రోజున యెల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి చింతల మోహన్ సందర్శించారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న పిల్లలందరు సామాన్య, పేద కుటుంబాలకు చెందిన వారని వారికి చక్కని విలువలతో కూడిన విద్య అందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలనీ అన్నారు.ప్రభుత్వ కళాశాలలో ఉత్తీర్ణత శాతం పెంచాలని అన్నారు.కళాశాలలో వనమహోత్సవం నిర్వహించారు. డి.ఐ.ఇ.ఒ మొక్కలు నాటారు. నేటి పరిస్థితుల్లో పర్యావరణం పరిరక్షించుకుంటేనే మానవ మనుగడ కొనసాగుతుందనీ లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు ఐదుకు తగ్గకుండా మొక్కలు నాటాల న్నారు. తెలంగాణ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి చింతల మోహన్, ఇంచార్జి ప్రిన్సిపాల్ సత్యనారాయణ, జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ అధికారి వాసరవేణి పర్శరాములు, మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, బుట్ట కవిత, నీరటి విష్ణు ప్రసాద్, ఆర్. గీత, కొడిముంజ సాగర్, అగోలం గౌతమి, చిలుక ప్రవళిక బోధనేతర సిబ్బంది విమల్ కుమార్,ఎం.డి తాజోద్దీన్, కె.దేవేందర్ మరియు లక్ష్మీ, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



